సోమవారం 3 ఫిబ్రవరి 2025

తెలంగాణ గీతం

తెలుగు దినపత్రిక

సంపుటి : 01 • సంచిక : 71 • పేజీలు : 4 • వెల రూ. 4/-

రంగారెడ్డి, నల్గొండ,ఖమ్మం, మెదక్, యాదాద్రిభువనగిరి,సూర్యాపేట,వరంగల్, నాగర్ కర్నూల్, హైదరాబాద్,వికారాబాద్, మహబూబ్నగర్, జనగాం, ములుగు,

విలేకరులు కావలెను

రిపోర్టర్లు కావలెను తెలంగాణలో తెలంగాణ గీతం తెలుగు దినపత్రిక కోసం జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు మరియు నియోజకవర్గ మరియు మండలాల వారీగా రిపోర్టర్స్ కావలెను సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ 8985188834

పంచాయితీ ఎన్నికలపై

కమలం ఫోకస్

- రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది.
- ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి
- కొత్త జిల్లా అధ్యక్షులను ప్రకటించనున్న కమలం పార్టీ
- రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు సమాచారం

హైదరాబాద్

తెలంగాణలో త్వరలోనే గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న వేళ.. కమలం పార్టీ కీలక చర్యలు తీసుకుంటుంది. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను ఎంపిక చేసే పనిలో పడింది. ఈ క్రమంలోనే ఇప్పటికే వార్డు, గ్రామ, మండల, డివిజన్ అధ్యక్షుల నియమాకాన్ని పూర్తి చేసింది. అనంతరం జిల్లా అధ్యక్షుల నియామకంపై దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలోనే సోమవారం కొత్త జిల్లా అధ్యక్షులను కమలం పార్టీ హైకమాండ్ ప్రకటించనుంది. ఈ మేరకు బీజేపీ తెలంగాణ ఇంఛార్జ్ సునీల్ బన్సల్, ఎన్నికల పరిశీలకులు అరవింద మీనన్, బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డిలు కేంద్ర నాయకత్వంతో చర్చించి - మిగతా3లో

తెలంగాణలో బీసీ జనాభా

46.25 శాతం

- 4న క్యాబినెట్ ముందుకు కులగణన నివేదిక
- తెలంగాణలో 96.9 శాతం కులగణన సర్వే జరిగింది
- 3.1 శాతం మంది సర్వేలో పాల్గొనలేదు
- దేశంలో ఎక్కడా ఇలాంటి సర్వే జరగలేదు
- బీసీ జనాభా లెక్కించాలనేది రాహుల్ ఆశయం
- తెలంగాణలో లెక్క తేలిన బీసీ జనాభా..
- సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే
- అధికారికంగా ప్రకటించిన కమిటీ..
- మంత్రివర్గ ఉపసంఘం చైర్మన్, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్

కేబినెట్ సబ్ కమిటీకి కులగణన నివేదికను ప్లానింగ్ కమిషన్ అధికారులు ఇచ్చారు. తెలంగాణలో 50 రోజుల పాటు కులగణన సర్వే జరిగింది. 1,03,889 మంది అధికారులతో ప్రభుత్వం కులగణన సర్వే చేయించింది. 96.9 శాతం కుటుంబాలను అధికారులు సర్వే చేశారు. రాష్ట్రంలో కులగణన లెక్క వెల్లడైంది. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ సుల్తానియా రాష్ట్రంలో కులగణన అంశంపై రూపొందించిన నివేదికను మంత్రివర్గ ఉపసంఘానికి అందజేశారు. మంత్రివర్గ ఉపసంఘం సమావేశమై నివేదికపై చర్చించిన అనంతరం మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. వెనుకబడిన తరగతులకు న్యాయం చేయాలనేదే తమ ఆకాంక్ష - మిగతా3లో

ఈనెల 4న అసెంబ్లీ

ప్రత్యేక సమావేశం

- అంత అర్జెంట్‌గా ఎందుకంటే..
- 11 గంటలకు కుల గణన సర్వేను సభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది.
- తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.
- సమావేశాల్లో బీసీ కులగణనపై చర్చించనుంది
- దీని కోసం ఈ నెల 4వ తేదీన అసెంబ్లీ సమావేశం నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైంది.

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఈ నెల 4వ తేదీ ప్రత్యేకంగా జరుగనుంది. ఉదయం 11 గంటలకు అసెంబ్లీ సమావేశం ప్రారంభం కానుంది. 11 గంటలకు కుల గణన సర్వేను సభలో ప్రభుత్వం ప్రవేశ పెట్టనుంది. అయితే తెలంగాణ రాష్ట్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి రేవంత్ ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. - మిగతా3లో

మావోయిస్టుల కుట్ర భగ్నం

- 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది.
- ఊసూరు – ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తింపు
- సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ఐఈడీ ధ్వంసం

గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి

- గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని
- మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలి
- అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరిక
- కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి

ఢిల్లీలో బీజేపీదే అధికారం

- ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం..
- మార్చి 8న మహిళల ఖాతాల్లో..
- ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడింది
- అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తాం
- బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదు
- ఏ ఒక్క మురికివాడను కూల్చం.. మోదీ భరోసా
- ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ

బీజేపీపై యుద్ధం

ప్రకటిస్తున్నా..

- ఫిబ్రవరి 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక బీఆర్ అంబేద్కర్ విగ్రహాల వద్ద నిరసన కార్యక్రమాలు
- తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి, రాజకీయాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అందరు కలిసి రావాలి
- రాష్ట్రానికి కేంద్ర నిధులు ఇచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తాం
- తెలంగాణ పట్ల ప్రేమ ఉంటే బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేయాలి
- అయినా కొన్ని రాష్ట్రాలకే బడ్జెట్ కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యమవుతోంది
- పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

హైదరాబాద్

సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి కేంద్రం మొండిచేయి చూపినందుకు నిరసనగా డాక్టర్ బాబా సాహెబ్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం సాక్షిగా బీజేపీపై యుద్ధం ప్రకటిస్తున్నట్లు పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. సాధారణ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రంపై వివక్షకు నిరసనగా ఆదివారం ట్యాంక్ బండపై ఉన్న బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సారథ్యంలో నిరసన చేపట్టారు. అనంతరం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఫిబ్రవరి 3వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా స్థానిక బీఆర్ అంబేద్కర్ విగ్రహల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పార్టీ కేడర్‌కు ఆయన పిలుపు నిచ్చారు. తెలంగాణ సంక్షేమం, అభివృద్ధి, రాజకీయాలు పక్కన పెట్టి పార్టీలకు అతీతంగా అందరు కలిసి రావాలని ఆయన - మిగతా3లో

మధ్యతరగతి ప్రజల

విన్నపాలను విన్నాం

- బ్యూరోకాట్స్‌ను ఒప్పించే పని కూడా మోదీనే చేశారు: నిర్మల సీతారామన్
- ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారు
- ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారు
- ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదు
- నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోంది

ఢిల్లీలో బీజేపీదే అధికారం

న్యూఢిల్లీ: ఢిల్లీలో త్వరలో కొత్త వసంతం రాబోతున్నదని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. ఈసారి ఢిల్లీలో బీజేపీదే అధికారమని ఆయన చెప్పారు. ఫిబ్రవరి 8న బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళల ఖాతాల్లో రూ.2,500 చొప్పున పడుతాయని హామీ ఇచ్చారు. ఆర్కే పురం ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్న ప్రధాని మోదీ.. ఆప్ ప్రభుత్వం అసత్యాలు ప్రచారం చేస్తోందని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఢిల్లీలో ఏ ఒక్క గుడిసెను తొలగించబోమని, సంక్షేమ పథకాలను రద్దు చేయబోమని, అన్ని సంక్షేమ పథకాలను కొనసాగిస్తామని ప్రధాని స్పష్టంచేశారు. ఆరోగ్య రంగంలోనూ 'ఆపద' ప్రభుత్వం అవినీతికి పాల్పడిందని, ప్రజలను దోచుకున్నవారు తిరిగి ఇచ్చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెహ్రూ హయాంలో రూ.12 లక్షల ఆదాయం ఉంటే నాల్గో వంతు వేతనాన్ని ప్రభుత్వం ట్యాక్స్ రూపంలో వెనక్కి తీసుకునేదని, ఇందిర హయాంలో అయితే రూ.12లక్షల ఆదాయంపై దాదాపు రూ.10 లక్షలు ట్యాక్స్ రూపంలో పోయేవని ఆయన గుర్తుచేశారు.

పదిపన్నేండేళ్లకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలో రూ.12 లక్షలు సంపాదిస్తే రూ.2.60 లక్షలు ట్యాక్స్ రూపంలో ఇవ్వాల్సి వచ్చేదని, బీజేపీ తాజా బడ్జెట్ తర్వాత ఏడాదికి రూ.12 లక్షలు సంపాదించేవారు కూడా ఒక్క రూపాయి పన్ను కట్టాల్సిన అవసరం లేదని ప్రధాని చెప్పారు. సోమవారం వసంత పంచమి వస్తోందని, ఆ తర్వాత వాతావరణంలో మార్పు ప్రారంభమవుతుందని అన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో అభివృద్ధికి సంబంధించిన కొత్త వసంతం రానుందని చెప్పారు. ఢిల్లీలో ఓటింగ్‌కు ముందే చీపురు పుల్లలు ఒక్కొక్కటి ఊడిపోతున్నాయని, ఆప్ నాయకులు ఆ పార్టీని వదిలి వెళ్తున్నారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధిస్తే ఢిల్లీలోని ఒక్క మురికివాడను కూడా కూల్చమని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే మురికివాడలను లక్ష్యంగా చేసుకుందంటూ ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ చేసిన ఆరోపణలను ప్రధాని కొట్టివేశారు. ఒక్క మురికివాడను కూడా తాము కూల్చే ప్రసక్తి లేదన్నారు. ఆప్ తమ ప్రకటనతో ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని, తాము ప్రచారం కోసం ప్రకటనలు చేయమని, చేసిన వాగ్దానాలను నిలబెట్టుకునేందుకు బడ్జెట్‌లో వెసులుబాట్లు కల్పిస్తామని ఢిల్లీలోని ఆర్కే పురంలో ఆదివారంనాడు జరిగిన ర్యాలీలో మోదీ పేర్కొన్నారు.

పథకాలన్నీ కొనసాగిస్తాం

అమలులో ఉన్న ప్రజాసంక్షేమ పథకాలన్నింటికీ తాము కొనసాగిస్తామని ఢిల్లీ ప్రజలకు మోదీ భరోసా ఇచ్చారు. ప్రజాప్రయోజనాలకే తాము పెద్దపీట వేస్తామని, ప్రజలకు ప్రయోజనం చేకూర్చే ఏ పథకాన్ని కూడా అధికారంలోకి వచ్చిన తర్వాత ఆపేసే ప్రసక్తి ఉండదని చెప్పారు. పూర్వాంచల్, బిహారీ కమ్యూనిటీల నుంచి తనకు పెద్ద సంఖ్యలో మెసేజ్‌లు వచ్చినట్టు చెప్పారు. "వారి మనోభావాలను నేను అర్థం చేసుకోగలను. నేను కూడా పూర్వాంచల్ ఎంపీనే. కోవిడ్ సమయంలో వారి పట్ల కొన్ని పార్టీలు అనుచితంగా వ్యవహరించాయి. ఢిల్లీలోని బలవంతంగా పంపేశారు. కానీ బీజేపీ ప్రభుత్వం పూర్వాంచల్, బీహార్ ప్రజలకు ఎప్పుడూ బాసటగా ఉంటుంది" అని అన్నారు.

స్థానిక రైతులకు మేలు చేసేందుకు మఖానా బోర్డ్

బీహార్ కోసం ఎన్డీయే చేస్తున్న ప్రయత్నాలను మోదీ వివరిస్తూ, మఖానా బోర్డు ఏర్పాటు వల్ల స్థానిక రైతులకు, ముఖ్యంగా మఖానా సేద్యంలో ఉన్న దళిత కుటుంబాలకు మేలు జరుగుతుందని అన్నారు. దళిత కుటుంబాలకు మేలు చేసే పని ఎప్పుడూ తలపెట్టినప్పుడుల్లా కొందరు వ్యక్తులు తనను పరిహసిస్తుంటారని చెప్పారు.

మహిళలందరికీ రక్షణ కవచం

దేశంలోని తల్లులు, ఆడకూతుళ్లందరికీ మోదీ రక్షణ కవచంగా ఉంటారని ప్రధాని చెప్పారు. మూడోసారి దేశానికి తాను సేవలందిస్తున్నానంటే దేశంలోని మహిళల ఆశీర్వాదమే కారణమని అన్నారు. మోదీ ఇచ్చే ప్రతి హామీలోనూ మహిళలకు కీలక భూమిక ఉంటుందని స్పష్టంచేశారు.

అవినీతిలో దెందూదొందే

కాంగ్రెస్, ఆప్ పార్టీల అవినీతిపై మోదీ విమర్శలు గుప్పించారు. క్రీడల అభివృద్ధి పేరుతో రెండు పార్టీలు ఢిల్లీ యువతను వంచించాయని ఆరోపించారు. సీడబ్ల్యూజీ స్కామ్‌తో కాంగ్రెస్‌పై పడిన మచ్చ చెరిగిపోదని, స్పోర్ట్ యూనివర్శిటీ ముసుగులో ఢిల్లీ యువత భవిష్యత్తుతో ఆప్‌దా పార్టీ ఆడుకుందని విమర్శించారు. ఇవాల్టి యంగ్ ఇండియా బీజేపీని బలంగా నమ్ముతూ మద్దతిస్తోందని స్పష్టం చేశారు.

బడ్జెట్‌లో మధ్యతరగతికి స్నేహహస్తం

ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌పై ప్రధానమంత్రి ప్రశంసలు కురిపించారు. ఇది "మధ్యతరగతి వర్గాల మైత్రీ బడ్జెట్" అని, "ప్రజా బడ్జెట్" అని అన్నారు. మధ్యతరగతి వర్గాన్ని గౌరవించి, నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి రివార్డులు ఇచ్చే పార్టీ బీజేపీ అని చెప్పారు. కొత్త బడ్జెట్‌తో మధ్యతరగతి ప్రజలకు రోజువారీ అవసరాలు, కొనుగోళ్లు సులభతరమవుతాయని అన్నారు.

నెహ్రూ, ఇందిరపై చురకలు

ప్రజలు సంపాదించుకునే దానిపై మాజీ ప్రధానులు జహహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ భారీగా పన్నులు వడ్డించే వారని, కానీ తమ ప్రభుత్వం పన్నుభారాన్ని సులభతరం చేసి మధ్యతరగతి వర్గానికి ఉపశమనం కలిగించిందని వివరించారు. నెహ్రూ హయాంలో ఒక వ్యక్తి రూ.12 లక్షలు సంపాదిస్తే నాలుగోవంతు పన్ను రూపంలో వెళ్లిపోయేదని, ఇప్పుడు ఇందిరాగాంధీ ప్రభుత్వం ఉంటే రూ.12 లక్షలకు సుమారు రూ.10 లక్షలు టాక్సుల్లోకి వెళ్లిపోయేవని చెప్పారు. కాంగ్రెస్ హయాంలో రూ.12 లక్షల ఆదాయం అంటే రూ.2.6 లక్షలు పన్నుగా చెల్లించాల్సి వచ్చేదని, కేంద్రం ప్రవేశపెట్టిన తాజా బడ్జెట్‌తో రూ.12 లక్షల ఆదాయం సంపాదించే వారు పన్ను కట్టనవసరం లేదని (జీరో టాక్స్) వివరించారు.

కార్యకర్తలకు దిశానిర్దేశం

ఫిబ్రవరి 5వ తేదీ ఎంతో దూరంలో లేదని, బీజేపీ కార్యకర్తలు, శ్రేయాభిలాషులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి కుటుంబాన్ని, ఓటరును కలుసుకుని మోదీ అభినందనలు, శాల్యూటేషన్‌ను వారికి చేరవేయాలని ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఢిల్లీని ఆప్‌దా ప్రభుత్వం నుంచి విముక్తి చెప్పాలని కార్యకర్తలందరినీ కోరుతున్నానని, ఫిబ్రవరి 5న బీజేపీకి ఓటు వేసేందుకు ప్రతి ఒక్క కార్యకర్త తమతో ఐదుగురిని పోలింగ్ కేంద్రానికి తీసుకెళ్లాలని సూచించారు.

మళ్లీ మాదే విజయం.. ఓటమి భయంతో బీజేపీ గూండాయిజం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో మళ్లీ విజయం తమదేనని ఆప్ కన్వీనర్ అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఆప్ చారిత్రాత్మక విజయం దిశగా దూసుకెళ్తుండగా.. బీజేపీ పరిస్థితి రోజురోజుకు దిగజారిపోయిందని ఎద్దేవా చేశారు. ఓటమి భయంతో బీజేపీ నేతలు ఢిల్లీలో గూండాయిజం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజలపై దాడులు చేస్తున్న బీజేపీ శ్రేణులపై చర్యలు తీసుకోకుండా పోలీసులకు ఆదేశాలు వెళ్లాయని కేజ్రీవాల్ విమర్శించారు. ఢిల్లీలో ఈ విధమైన ఎన్నికలను ప్రజలు ఇంతకుముందు ఎప్పుడూ చూడలేదని కేజ్రీవాల్ అన్నారు. బీజేపీ గూండాయిజానికి వ్యతిరేకంగా అందరం ఏకం కావాల్సిన అవసరం ఉందని ఢిల్లీ ప్రజలకు పిలుపునిచ్చారు. బీజేపీ గూండాయిజాన్ని దేశం దృష్టికి తెచ్చేందుకు ప్రత్యేక హ్యాష్‌ట్యాగ్‌ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. బీజేపీ లేదా అధికార యంత్రాంగం దాడులు చేసినా, వేధింపులకు గురిచేసినా ఈ హ్యాష్‌ట్యాగ్ ద్వారా సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ కోరారు. మీకు జరగకపోయినా ఏదైనా ఘటన మీ దృష్టికి వస్తే 'అమిత్ షా గుండాగిరి హ్యాష్‌ట్యాగ్'ను వాడి తమకు సమాచారం ఇవ్వాలని కేజ్రీవాల్ సూచించారు. పోలీసులు మీతో తప్పుగా వ్యవహరించినా, అధికారులు లేదా బీజేపీ నేతలు మిమ్మల్ని వేధింపులకు గురిచేసినా హ్యాష్‌ట్యాగ్ ద్వారా తెలియజేయాలన్నారు. అమిత్‌షా ఢిల్లీ ప్రజలపై ఏ విధంగా గూండాగిరి చేస్తున్నరో దేశం మొత్తం చూస్తున్నదని వ్యాఖ్యానించారు. బీజేపీ మనలను భయపెట్టడానికి ఎన్ని ప్రయత్నాలు చేసినా మనం బెదరవద్దని సూచించారు. అంతేగాక, ఢిల్లీ ఎన్నికలకు ముందు మురికివాడల్లో నివసించే, ఆర్థికంగా బలహీనులైన వర్గాల వారి ఓటు హక్కును తొలగించడానికి పెద్ద కుట్ర జరుగుతోందని అర్వింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. అంతేకాదు సర్వెంట్ క్వార్టర్స్, ధోబీ ఘాట్లు, మురికివాడల్లో నివసించేవారి నుంచి తనకు చాలా కాల్స్ వస్తున్నాయని, ఓటర్లకు రూ.3000 చొప్పున ఇస్తున్నారని ఆయన అన్నారు.



స్వతంత్ర పరిశీలకులను నియమించండి.. ఈసీకి కేజ్రీవాల్ లేఖ

న్యూఢిల్లీ: అసెంబ్లీ ఎన్నికలకు మరో మూడు రోజులే ఉండటంతో పార్టీల ప్రచారం ముమ్మరంగా సాగుతోంది. కార్యకర్తలపై దాడుల ఆరోపణలపై ఆమ్ ఆద్మీ పార్టీ చీఫ్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ఎన్నికల కమిషన్‌కు ఆదివారంనాడు లేఖ రాశారు. తమ పార్టీ కార్యకర్తలపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. న్యూఢిల్లీ నియోజకవర్గానికి స్వతంత్ర పరిశీలకులను నియమించాలని ఈసీని కోరారు. ఆప్ వలంటీర్లకు రక్షణ కల్పించాలని, కార్యకర్తలపై దాడులను నిలువరించడంలో విఫలమైన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలని కేజ్రీవాల్ ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ)కు విజ్ఞప్తి చేశారు. దాడుల ఘటనలకు బాధ్యులైన బీజేపీ కార్యకర్తలను అరెస్టు చేయాలని కోరారు. శనివారంనాడు రోహిణి ఏరియాలో జరిగిన బహిరంగం సభలో ఆప్ ఎమ్మెల్యే మొహిదర్ గోయల్‌పై దాడి జరిగిందన్నారు. సెక్టార్ 11లోని పాకెట్ హెచ్ నివాసులతో గోయెల్ మాట్లాడుతుండగా ఆయనపై దాడి జరిగినట్టు చెప్పారు. న్యూఢిల్లీ నియోజకవర్గంలో ప్రచారం చేయకుండా ఆప్ కార్యకర్తలపై బీజేపీ వర్కర్లు దాడికి పాల్పడినట్టు రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ సైతం ఎన్నికల కమిషన్‌కు శనివారంనాడు లేఖ రాశారు. ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరుగనుండగా, ఫిబ్రవరి 8న ఫలితాలు వెలువడతాయి.

ప్రయాగ్‌రాజ్‌కు పోటెత్తిన భక్తులు.. త్రివేణీ సంగమంలో 42 లక్షల మంది పుణ్యస్నానాలు

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌కు భక్తులు పోటెత్తారు. వసంత పంచమి నేపథ్యంలో మహాకుంభ మేళాకు భారీగా తరలివచ్చారు. మూడోది, చివరి అమృత్ స్నాన్ కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు త్రివేణీ సంగమానికి చేరుకుని పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 41.90 లక్షల మంది భక్తులు నదీ స్నానాలు ఆచరించినట్లు అధికారులు తాజాగా వెల్లడించారు. ఇక కుంభమేళా ప్రారంభమైన జనవరి 13వ తేదీ నుంచి ఫిబ్రవరి 1 వరకు 33.61 కోట్ల మందికిపైగా పుణ్యస్నానాలు చేసినట్లు తెలిపారురు. ఫిబ్రవరి 26వ తేదీ వరకూ కొనసాగే ఈ కుంభమేళాకు 50 కోట్ల మంది హాజరయ్యే అవకాశం ఉందని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేస్తున్నది. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేసింది. కాగా, వసంత పంచమి నేపథ్యంలో భక్తులు హరిద్వార్‌లోని హరి కి పౌరీ వద్ద గంగా నదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. తెల్లవారుజామునే పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు పవిత్ర స్నానం చేసి గంగమ్మకు హారతి సమర్పించారు.

"మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం'

రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు నిర్ణయం తీసుకోవడం వెనక ప్రధాని నరేంద్ర మోదీ ప్రోత్సాహం ఉందని ఓ ఇంటర్వ్యూలో వెల్లడించారు నిర్మలా సీతారామన్. ట్యాక్స్ రిలీఫ్ విషయంలో ప్రధాని మోదీ ముందు నుంచి ఓ క్లారిటీతో ఉన్నారని, అందుకే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిబేట్ ఇవ్వగలిగామని చెప్పారు. అయితే.. ఈ నిర్ణయం తీసుకునే ముందు ప్రధాని మోదీని ఎలా ఒప్పించగలిగారు అని అడగ్గా.. ఆసక్తికర సమాధానం ఇచ్చారు ఆర్థిక మంత్రి. ప్రధాని మోదీ ఎప్పుడూ మధ్యతరగతి గురించే ఆలోచిస్తారని, ఆయనను కన్విన్స్ చేయడానికి పెద్దగా కష్టపడలేదని వివరించారు. కాకపోతే..వేరే రకంగా కొన్ని ఇబ్బందులు ఎదురైనా..వాటిని చక్కదిద్దగలిగానని అన్నారు. నిజానికి ఈ ట్యాక్స్ శ్లాబ్‌లను సులభతరం చేసేందుకు ప్రభుత్వం ఎప్పటి నుంచో కసరత్తు చేస్తోందని చెప్పారు నిర్మలా సీతారామన్. డైరెక్ట్ ట్యాక్స్‌ల భారాన్ని వీలైనంత వరకూ తగ్గించాలని చూసినట్టు తెలిపారు. ట్యాక్స్ కట్టడాన్ని చాలా మంది ఓ గౌరవంగా భావిస్తున్నారని, వాళ్లు గౌరవానికి తగ్గట్టుగా వ్యవహరించడం ప్రభుత్వ బాధ్యత అని చెప్పారు. ప్రధాని నరేంద్ర మోదీ సామాన్యుల మనసు తెలుసు కుంటారని, వాళ్ల మాటలు వింటారని అన్నారు నిర్మలా సీతారామన్. అందుకే ట్యాక్స్ మినహాయింపు ఇవ్వగలిగామని వెల్లడించారు. ప్రజల కోసం తీసుకొచ్చిన బడ్జెట్ అని వివరించిన ఆమె..పన్ను తగ్గింపు విషయాన్ని చెప్పగానే ప్రధాని మోదీ అంగీకరించారని అన్నారు. కాకపోతే కొంత మంది బ్యూరోక్రాట్స్‌ని ఒప్పించడానికే చాలా సమయం పట్టిందని తెలిపారు. "మధ్యతరగతి ప్రజల విన్నపాలను విన్నాం" అని స్పష్టం చేశారు. ఈ పన్ను మినహాయింపు గురించి ఆర్థికమంత్రి ప్రకటన చేసిన వెంటనే ప్రధాని నరేంద్ర మోదీ గట్టిగా బల్ల చరిచారు. ఆమె నిర్ణయాన్ని స్వాగతిస్తూ అభినందించారు. కేంద్రమంత్రులు కూడా ఈ నిర్ణయానికి మద్దతు తెలిపారు. బడ్జెట్ ప్రసంగం ముగిసిన తరవాత ప్రధాని మోదీ ప్రత్యేకంగా నిర్మలా సీతారామన్ దగ్గరకు వెళ్లి అభినందించారు. ఇది ప్రజల బడ్జెట్ అని కితాబునిచ్చారు.

మావోయిస్టుల కుట్ర భగ్నం

ఛత్తీస్‌గఢ్ : ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులు, భద్రత దళాల మధ్య బీకర పోరు జరుగుతోంది. అలాంటి వేళ.. మావోయిస్టుల కుట్రను భద్రతా బలగాలు ఆదివారం భగ్నం చేశాయి. బీజాపూర్ జిల్లా ఊసూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు అమర్చిన ఐఈడీ బాంబ్‌ను భద్రతా దళాలు గుర్తించి.. వాటిని ధ్వంసం చేశాయి. ఊసూరు – ఆనపల్లి రహదారిలో 25 కేజీల ఐఈడీనీ బాంబ్ డిటెక్ట్ స్క్వాడ్ గుర్తించింది. అనంతరం ఈ ఐఈడీని సీఆర్‌పీఎఫ్ 196 బెటాలియన్ ఆధ్వర్యంలో ధ్వంసం చేశారు. మావోయిస్టుల కోసం భద్రతా దళాలు కూంబింగ్ నిర్వహిస్తున్నాయి. అందులోభాగంగా ఊసూరు–ఆనపల్లి రహదారిపై ఈ ఐఈడీని గుర్తించాయి. మరోవైపు బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం ఎన్‌కౌంటర్ చోటు చేసుకుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో ఎనిమిది మంది మావోయిస్టులు హతమయ్యారు. ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. ఈ ఘటన స్థలంలో ఆయుధాలను భద్రతా దళాలు స్వాధీనం చేసుకున్నాయి. గంగలూరు పీఎస్ పరిధిలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టులు భారీగా సమావేశమైనట్లు నిఘా వర్గాల ద్వారా భద్రతా దళాలకు సమాచారం అందింది. దీంతో భద్రతా దళాలు కూబింగ్ చేపట్టాయి. దీంతో మావోయిస్టులకు పోలీసులు తారస పడ్డారు. దాంతో మావోయిస్టులు కాల్పులకు తెగబడ్డారు. ప్రతిస్పందనగా పోలీసులు సైతం కాల్పులు జరిపారు. మరోవైపు గత నెల రోజులుగా ఛత్తీస్‌గఢ్‌లో పలు ఎన్‌కౌంటర్లు జరిగాయి. వీటిలో దాదాపు 50 మంది మావోయిస్టులు మరణించారు. ఇంకా చెప్పాలంటే.. జనవరి 16వ తేదీన బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 18 మంది మావోయిస్టులు హతమయ్యారు. ఆ కొద్ది రోజులకే ఛత్తీస్‌గఢ్–ఒడిశా సరిహద్దుల్లోని గరియాబంద్ జిల్లా కుల్హాడీఘాట్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రామచంద్రారెడ్డి ప్రతాప్‌రెడ్డి అలియాస్ చలపతి అలియాస్ జయరాం మృతి చెందారు. ఆయనపై రూ. కోటి రివార్డుంది. ఈ ఎన్‌కౌంటర్‌లో మొత్తం 24 మంది మరణించారు. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలించాలని కేంద్రం పకడ్బందీ వ్యూహ రచనతో ముందుకు వెళ్తోంది. ఆ క్రమంలో గతేడాది అంటే..2024లో ఛత్తీస్‌గఢ్‌లో మొత్తం 219 మంది మావోయిస్టులను భద్రతా బలగాలు మట్టుబెట్టాయని గణాంకాలు స్పష్టం చేశాయి. దేశంలో అన్ని రాష్ట్రాల్లో మావోయిస్టులు తుడిచి పెట్టుకు పోయారు. కానీ ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం ఇంకా మావోయిస్టులు అలజడి ఉంది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్రంలో సైతం మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం నడుం బిగించింది.

గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలి

న్యూఢిల్లీ: కేంద్ర పెట్రోలియం శాఖ సహాయ మంత్రి సురేష్ గోపి వివాదస్పద వ్యాఖ్యలు చేశారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాల వారికి ఇవ్వాలని అన్నారు. నటుడి నుంచి రాజకీయ నేతగా మారిన సురేష్ గోపి ఆదివారం ఢిల్లీలో జరిగిన బీజేపీ ఎన్నికల ప్రచారంలో మాట్లాడారు. గిరిజన వ్యవహారాల శాఖను ఉన్నత కులాలు వారు పర్యవేక్షిస్తేనే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని అన్నారు. 'గిరిజన సమాజానికి చెందిన వ్యక్తి మాత్రమే ఆ వ్యవహారాల శాఖ మంత్రి అవుతున్నారు. ఇది మన దేశానికి శాపం. గిరిజన సమాజం వెలుపల నుంచి ఒకరిని వారి సంక్షేమం కోసం నియమిం చాలనేది నా కల. నా భావన. ఒక బ్రాహ్మణుడు లేదా నాయుడు ఆ శాఖ బాధ్యతలు చేపట్టనివ్వండి. గణనీయమైన మార్పు ఉంటుంది' అని అన్నారు. కాగా, అదే విధంగా గిరిజన నాయకులకు ఉన్నత వర్గాల సంక్షేమ శాఖ ఇవ్వాలని సురేష్ గోపి సూచించారు. మన ప్రజాస్వామ్య వ్యవస్థలో అలాంటి మార్పు జరుగాలని అన్నారు. అలాగే గిరిజన వ్యవహారాల శాఖను నిర్వహించాలనే తన కోరికను కూడా ఆయన వ్యక్తం చేశారు. ఆ మంత్రిత్వ శాఖను తనకు కేటాయించాలని ప్రధాని మోదీని కోరినట్లు తెలిపారు. అయితే, శాఖల కేటాయింపులో కొన్ని విధానాలు ఉన్నాయని అన్నారు.

మరోవైపు కేరళలోని త్రిస్సూర్ ఎంపీ సురేష్ గోపి చేసిన ఈ వ్యాఖ్యలపై ఆ రాష్ట్రంలో విమర్శలు వెల్లువెత్తాయి. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి బెనోయ్ విశ్వం తీవ్రంగా మండిపడ్డారు. కుల వ్యవస్థపై వ్యాఖ్యలు చేసిన సురేష్ గోపితోపాటు విద్య, సంక్షేమంలో కేరళ వెనుకబడిందని రాష్ట్రాన్ని అవమానించిన కేంద్ర సహాయ మంత్రి జార్జ్ కురియన్‌ను మంత్రి పదవుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

రాజీనామా చేస్తా.. అయోధ్య ఎంపీ సంచలన ప్రకటన

అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో 22 ఏళ్ల దళిత యువతి దారుణ హత్య సంచలనమైంది. బాధిత కుటుంబాన్ని కలిసిన సమాజ్‌వాద్ పార్టీ అయోధ్య ఎంపీ అవధేష్ ప్రసాద్ ఈ ఘటనపై ఆదివారంనాడు ఏర్పాటు చేసిన వీడియో సమావేశంలో ఒక్కసారిగా గుక్కపెట్టి ఏడ్చారు. "ఆమెను కాపాడలేకపోయాను, నేను రాజీనామా చేస్తాను" అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో పక్కనే ఉన్న మాజీ మంత్రి నారాయణ్ పాండే పవన్, ఎస్పీ జిల్లా అధ్యక్షుడు ప్రశాంత్ యాదవ్ ఆయనను ఊరడించే ప్రయత్నం చేశారు. మృతురాలి కోసం పోరాడాలని, ఆమెకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. దీనికి ఆయన వెంటనే స్పందిస్తూ, ఢిల్లీ వెళ్తాను.. లోక్‌సభలో ప్రధాని ముందు ఈ అంశం లేవనెత్తుతాను, ఆ విషయంలో న్యాయం జరక్కుండే లోక్‌సభ సభ్యత్వానికి కూడా రాజీనామా చేస్తానంటూ కంటతడి పెట్టారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

ఏం జరిగింది?

గత గురువారం రాత్రి నుంచి కనిపించకుండా పోయిన దళిత మహిళ ఆ గ్రామానికి 500 మీటర్ల దూరంలోని ఒక కాలువలో మృతదేహంగా శనివారం ఉదయం కనిపించింది. ఆమె కాళ్లు, చేతులు కట్టేసి ఉండటంతో పాటు శరీరంపై పలు చోట్ల లోతైన గాయాలు, ఫ్రాక్చర్లు ఉన్నాయని, కళ్లు తీసేశారని మృతురాలి కుటుంబ సభ్యులు తెలిపారు. ఘటనా స్థలి వద్దే జరిగిన దారుణం చూసి మృతురాలి సోదరి, ఇద్దరు మహిళలు స్పృహతప్పి పడిపోయారు. కాగా, శుక్రవారం రాత్రి యువతి కనిపించకుండా పోయినట్టు ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేశామని, మృతదేహం కనిపించడంతో పోస్ట్‌మార్టం కోసం పంపామని, రిపోర్ట్ రాగానే తదుపరి చర్యలు తీస్నుంటామని సర్కిల్ ఆఫీసర్ అషుతోష్ తివారి తెలిపారు. అయితే పోలీసులకు సకాలంలో ఫిర్యాదు చేసినా వారు ఎలాంటి గాలింపు చర్యలు చేపట్టలేదని మృతురాలి కుటుంబసభ్యులు ఆరోపించారు. ఘటనా స్థలికి పెద్దఎత్తున చేరుకున్న గ్రామస్థులు బాధితురాలికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేసుపై విచారణ జరుపుతున్న పోలీసులు బాధ్యులైన వారిని పట్టుకునేందుకు గాలింపు చర్యలు చేపట్టారు.

బీజేపీపై యుద్ధం ప్రకటిస్తున్నా

-మొదటిపేజీ తరువాయి

సూచించారు. రాష్ట్రానికి కేంద్ర నిధులు ఇచ్చే వరకు శాంతియుతంగా పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రానికి చెందిన ఇద్దరు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డికి రాష్ట్రాభివృద్ధి పట్టదా? అంటూ వారిని పీసీసీ చీఫ్ నిలదీశారు. తెలంగాణ పట్ల ప్రేమ ఉంటే బండి సంజయ్, కిషన్ రెడ్డిలు తమ కేంద్ర మంత్రి పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కోసం సీఎం రేవంత్, మంత్రులు ఒంటరి పోరాటం చేస్తున్నారని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. తెలుంగింటి కోడలు నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశ సమగ్ర అభివృద్ధికి కాకుండా కేవలం రాజకీయ ప్రయోజనాలకే కేటాయించినట్లుగా ఉందన్నారు. తెలంగాణ సహా కాంగ్రెస్ పార్టీ పాలిత రాష్ట్రాలపై బీజేపీ చూపిస్తున్న వివక్ష, రాజకీయ కక్షకు ఈ బడ్జెట్ కేటాయింపులే నిదర్శనమన్నారు. రాష్ట్రంలో బీజేపీకి 8 మంది ఎమ్మెల్యేలు, 8 ఎంపీలు ఉన్నారని.. అయినా తెలంగాణకు కేంద్రం గాడిదగుడ్డు ఇచ్చిందంటూ మండిపడ్డారు. 'దేశమంటే మట్టి కాదోయ్ దేశమంటే మనుషులోయ్" అంటూ తెలుగు గేయం వినిపించి తెలుగు వారి ఆకాంక్షలకు, తెలుగు నేల అభివృద్ధికి మొండిచేయి చూపించారని వ్యంగ్యంగా అన్నారు. ఈ బడ్జెట్ కేటాయింపులు ఢిల్లీ, బిహార్ అసెంబ్లీ ఎన్నికల కోసమే అన్నట్లుగా ఉందన్నారు. రాజకీయ అవసరాల కోసం బీజేపీ కేంద్ర బడ్జెట్‌ను ఉపయోగించుకుంటూ రాష్ట్రాలను విడదీస్తూ.. జాతి సమగ్రతను పక్కన పెట్టిందని ఈ సందర్భంగా కేంద్రంపై ఆయన నిప్పులు చెరిగారు. బడ్జెట్‌లో దేశ సమ్మిళిత వృద్ధిని కొంచెం కూడా పట్టించుకోలేదంటూ కేంద్ర వైఖరిని తప్పు పట్టారు. బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణ పట్ల బీజేపీ సవితి ప్రేమను తెలియజేస్తుందన్నారు. అయినా కొన్ని రాష్ట్రాలకే బడ్జెట్ కేటాయింపులతో వికసిత్ భారత్ ఎలా సాధ్యమవుతోందని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. దేశ జీడీపీలో 5.1 శాతం వాటా ఉన్న తెలంగాణకు కేవలం 2.10 శాతమే మాత్రమే తిరిగి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ నుంచి జీఎస్టీ,

ఇతర పన్నుల రూపంలో సుమారు రూ. లక్ష వేల కోట్లు వసూలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం కనీసం రూ. 40 వేల కోట్లు కూడా తిరిగి ఇవ్వక పోవడం బాధాకరమన్నారు. బడ్జెట్‌లో విభజన చట్టం హామీలు, మెట్రో రెండో దశకు నిధుల కేటాయింపుతో పాటు ఇతర రంగాలకు కేటాయింపులు శూన్యమని గుర్తు చేశారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ అని గొప్పలకు పోయే బీజేపీకి దేశంలో ఉన్న 140 కోట్ల ప్రజలు, వారి సమస్యలు కనపడక పోవడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. 2025-26 బడ్జెట్ కేటాయింపులు చూసి తెలంగాణ ప్రజలు బీజేపీని ఎప్పటికీ క్షమించరన్నారు. తెలంగాణ అభ్యున్నతి కోసం రాజకీయాలకు అతీతంగా ప్రతీ తెలంగాణ పౌరుడు ఏకతాటిపైకి రావాలిసిన అవసరం ఉందని ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ నొక్కి చెప్పారు. కేంద్రం కక్ష పూరిత వైఖరికి నిరసనగా బీఆర్ఎస్‌తోపాటు తెలంగాణవాదులు ముందుకు రావాలంటూ పిలుపు నిచ్చారు. మాటిమాటికి ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీ నేతలు.. సీఎం రేవంత్ ఢిల్లీ పర్యటనను విమర్శిస్తారని.. మరి ప్రస్తుత బడ్జెట్ కేటాయింపులపై వారు ఏం సమాధానం చెబుతారంటూ ఈ సందర్భంగా వారిని నిలదీశారు. రాష్ట్ర నిధుల కోసం సీఎం రేవంత్, మంత్రులు ఢిల్లీకి వెళ్లి ప్రధాని మోదీని కలిసి యాచించిన తెలంగాణకు మాత్రం ఒరిగిందేమీ లేదని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణ పట్ల కేంద్రం వైఖరికి నిరసనగా సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా గల్లీ నుంచి పట్టణం వరకు జరిగే నిరసన కార్యక్రమాల్లో.. ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తోపాటు తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రుల దిష్టి బొమ్మలను దగ్ధం చేయాలని పార్టీ శ్రేణులకు ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు ఇచ్చారు.

అక్షింతలకు ఓటెద్దామా? అభివృద్ధికి ఓటెద్దామా?

మంత్రి సీతక్క మాట్లాడుతూ.. బీజేపీ వ్యవహారశైలిపై మంత్రి సీతక్క మండిపడ్డారు. తెలంగాణ అంటే బీజేపీకి పిచ్చి విద్వేషమని విమర్శించారు. రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా.. వారు బడ్జెట్ ద్వారా తెలంగాణ రాష్ట్రానికి తెచ్చింది గుండు సున్నా అని ఎద్దేవా చేశారు. అక్షింతలకు ఓటేస్తే తెచ్చింది గుండు సున్నా అని పేర్కొన్నారు. అక్షింతలు కాదు అభివృద్ధికి నిధులు ఇవ్వండంటూ కేంద్రాన్ని కోరారు. అయినా తెలంగాణపై ఇంత దారుణమైన వివక్షత ఎందుకు? అంటూ కేంద్రాన్ని ఈ సందర్భంగా ఆమె సూటిగా ప్రశ్నించారు. విభజన హామీలు ఎందుకు అమలు చేయలేదంటూ కేంద్రాన్ని నిలదీశారు. అక్షింతలకు ఓటెద్దామా? అభివృద్ధికి ఓటెద్దామా? అంటూ పార్టీ కేడర్‌ను ఆమె ప్రశ్నించారు. తెలంగాణకి ప్రత్యేక బడ్జెట్ ప్రకటించాలంటూ కేంద్రాన్ని సీతక్క డిమాండ్ చేశారు.

చరిత్రహీనులుగా మిగలకండి..

ఇదే నిరసన దీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. అన్ని రాష్ట్రాలు కలిపితేనే కేంద్రమవుతోందన్నారు. ఇది ఆరంభం మాత్రమేనని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణపై కేంద్రానికి ఎందుకు ఇంత వివక్షా అంటూ సందేహం వ్యక్తం చేశారు. తెలంగాణ నిధుల కోసం బీజేపీ ఎంపీలు గొంతెత్తాలని ఈ సందర్భంగా వారిని డిమాండ్ చేశారు. చరిత్రహీనులుగా మిగలకండంటూ బీజేపీ ఎంపీలకు ఆయన హితవు పలికారు. ప్రభుత్వం తరఫున నిధులు కావాలని కాలుకు బలపం కట్టుకొని తిరిగినా ఎందుకు ఇవ్వట్లేదని కేంద్రాన్ని ఆయన బల్లగుద్ది మరి ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్నాలంటూ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, డీసీసీలు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులకు పార్టీ అగ్రనేతలు సూచించారు.

తెలంగాణలో బీసీ జనాభా 46.25 శాతం..

-మొదటిపేజీ తరువాయి

అని మంత్రి చెప్పారు. రాహుల్‌గాంధీ ఆకాంక్ష మేరకు రాష్ట్రంలో సామాజక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు. మన దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వం నుంచి జనగణన జరుగుతున్నదని, అయితే అసలైన పేదలను గుర్తించేందుకు వీలుపడే కులగణన మాత్రం ఇంతవరకు జరగలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి చెప్పారు. 50 రోజుల్లోనే సర్వే పూర్తి చేశామని, కులగణన సర్వే నివేదికను అసెంబ్లీలో ప్రవేశపెడతామని తెలిపారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకే సామాజిక, కులగణన సర్వే చేపట్టామని తెలిపారు. దేశంలో బీసీ జనాభా లెక్కించాలనేది రాహుల్ ఆశయమని అన్నారు. సామాజిక న్యాయం కోసమే ఈ సర్వే అని, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేయాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఆకాంక్ష అని వెల్లడించారు.

రాష్ట్రవ్యాప్తంగా సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, కులగణన చేయాలని అసెంబ్లీ తీర్మానించిందని తెలిపారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అవసరమైన వివరాల సేకరణ కోసం కులగణన చేపట్టామని అన్నారు. సామాజిక కులగణన సర్వేలో 1,03,889 మంది ఎన్యుమరేటర్‌లు పాల్గొన్నారని చెప్పారు. రాష్ట్రంలోని 96.9 శాతం మంది అంటే 3.54 కోట్ల

మంది సర్వేలో పాల్గొని తమ వివరాలను అందించారని మంత్రి తెలిపారు. 3.1 శాతం మంది అంటే 16 లక్షల మంది వివిధ కారణాల వల్ల తమ వివరాలను అందించలేదని అన్నారు. రాష్ట్ర మొత్తం జనాభా 3.70 కోట్లని చెప్పారు. ప్రజల సామాజిక, ఆర్థిక, రాజకీయ, ఉపాధి తదితర అంశాలపై సమగ్ర అధ్యయనం జరిగిందని, సర్వేను అడ్డుకోవాలని కొందరు ప్రయత్నించినా అధికారులు విజయవంతంగా పూర్తిచేశారని తెలిపారు.

ఈ నెల 4న కులగణన నివేదికను రాష్ట్ర క్యాబినెట్ ముందు పెడుతామని, క్యాబినెట్‌లో చర్చించిన అనంతరం అసెంబ్లీలో ప్రవేపెడుతామని మంత్రి ఉత్తమ్ చెప్పారు. సమాజంలో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చేందుకు ప్రభుత్వం ముందుకు వెళ్తోందని అన్నారు. మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, దామోదర రాజనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

సర్వేలోని ముఖ్యమైన అంశాలు

రాష్ట్రంలోని 3,54,77,554 మంది వివరాలను ఈ సర్వే ద్వారా నమోదు చేశారు. మొత్తంగా 1,12,15,131 కుటుంబాల వివరాలు సర్వేలో ఉన్నాయి.

- కులగణన సర్వేలో పాల్గొన్న మొత్తం జనాభా 96.90 శాతం, సర్వేలో పాల్గొనని జనాభా 3.10 శాతం.
- సర్వే ప్రకారం రాష్ట్రంలో ఎస్సీ జనాభా 17.43 శాతం, ఎస్టీ జనాభా 10.45 శాతం, బీసీ జనాభా 46.25 శాతం.
- ముస్లిం మైనారిటీల్లో బీసీ జనాభా 10.08 శాతం. ముస్లిం మైనారిటీ బీసీలు సహా మొత్తం బీసీల జనాభా 56.33 శాతం.
- రాష్ట్రంలో ఓసీ జనాభా 15.79 శాతం. ముస్లిం మైనారిటీల్లో ఓసీ జనాభా 2.48 శాతం.
- రాష్ట్రంలో మొత్తం ముస్లిం మైనారిటీ జనాభా 12.56 శాతం.

కరీంనగర్ టూ హైదరాబాద్

రైల్వే లైన్ క్లియర్

కరీంనగర్ : తెలంగాణలో కనెక్టివిటీని పెంచడానికి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రాజెక్టులను చేపడుతోంది. దీంట్లో భాగంగానే మానేరు నదిపై బ్రిడ్జ్‌ను నిర్మించనున్నారు. విజయవాడ వద్ద కృష్ణా నదిపై నిర్మించినట్టు.. దీన్ని ప్లాన్ చేస్తున్నారు. ఇది పూర్తయితే కరీంనగర్ నుంచి హైదరాబాద్‌కు రావడం చాలా ఈజీ. కరీంనగర్‌ను సిద్దిపేట మీదుగా హైదరాబాద్‌తో నేరుగా అనుసంధానించనున్నారు. అందుకోసం మనోహరాబాద్? కొత్తపల్లి రైల్వే ప్రాజెక్టును ప్లాన్ చేశారు. దీనికి సంబంధించిన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. వీటిల్లో భాగంగా.. సిరిసిల్ల సమీపంలో మానేరు నదిపై 2.4 కిలో మీటర్ల పొడవుతో భారీ రైలు వంతెన నిర్మించనున్నారు. దీనికి రూ.332 కోట్లు ఖర్చు కానుందని తెలుస్తోంది. ఈ వంతెన పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. ప్రస్తుతం గోదావరి నదిపై పెద్దపెద్ద వంతెనలు ఉన్నాయి. ఇప్పుడు మానేరుపై నిర్మించే ఈ వంతెన వాటి సరసన చేరనుంది. విజయవాడలో కృష్ణా నదిపై నిర్మించిన రైలు వంతెన తరహాలో.. ఇనుప గర్డర్లతో దీన్ని నిర్మించబోతున్నారు. రైళ్లు వేగంగా వెళ్లినప్పుడు ఏర్పడే కంపన ప్రభావం పిల్లర్లపై చూపకుండా ఇనుప గర్డర్లు అడ్డుకుంటాయి. దీంతో అధికారులు ఈ డిజైన్‌కే మొగ్గు చూపారని తెలుస్తోందిమనోహరాబాద్? కొత్తపల్లి ప్రాజెక్టులో భాగంగా.. సిద్దిపేట వరకు రైలు సేవలు ప్రారంభమయ్యాయి. ప్రస్తుతం సిద్దిపేట? సిరిసిల్ల మధ్య పనులు జరుగుతున్నాయి. రైలు సిరిసిల్లకు చేరుకోవాలంటే మానేరు నదిని దాటాలి. సిరిసిల్ల శివారులోనే రైల్వే స్టేషన్‌ను నిర్మిస్తున్నారు. అక్కడికి చేరుకునే మార్గానికి కేవలం 10 కిలోమీటర్ల దూరంలోనే మిడ్ మానేరు ఉంది. అక్కడ బ్యాక్ వాటర్ ప్రభావం ఎక్కువ. అన్ని పరిస్థితులను పరిశీలించిన అధికారులు.. గతంలో గరిష్ట నీటిమట్టాన్ని పరిగణనలోకి తీసుకుని.. అంతకంటే ఎక్కువ చేరినా రైలు మార్గానికి ఇబ్బంది కాని రీతిలో వంతెనకు డిజైన్ చేశారు. నదీ తీరంలో ఉన్న గోపాలరావు పల్లి వద్ద వంతెన నిర్మాణం ప్రారంభమై.. సిరిసిల్ల వైపు అనుపురం గ్రామ పరిధిలో ల్యాండ్ అవుతుంది. ప్రయాణికుల రైళ్లు గంటకు 120 కిలోమీటర్ల వేగంతో వెళ్లినా ఇబ్బంది కాకుండా ఈ వంతెనను నిర్మించనున్నారు. ఈ వంతెన పనులను వెంటనే ప్రారంభించేలా సౌత్ సెంట్రల్ రైల్వే టెండర్లు పిలిచింది. గతంలో ఈ సెక్షన్ మధ్యలో భూ పరిహారం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో డిపాజిట్ చేయలేదు. దీంతో జాప్యం జరిగింది. ఇటీవల ఆ మొత్తం చెల్లించటంతో పనులు జరుగుతున్నాయి. సిరిసిల్ల వైపు లైన్ నిర్మాణం పూర్తయ్యేనాటికి.. వంతెన సిద్ధమయ్యేలా అధికారులు ప్లాన్ చేస్తున్నారు.

ఈనెల 4న అసెంబ్లీ ప్రత్యేక సమావేశం..

-మొదటిపేజీ తరువాయి

అయితే దీని కంటే ముందే బీసీ కులగణనపై ఓ నిర్ణయానికి రావాలని ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగానే కులగణన చేపట్టింది. అసెంబ్లీ సమావేశాల్లో బీసీ కులగణనపై చర్చించనుంది. దీని కోసం ఈ నెల 4వ తేదీన అసెంబ్లీ సమావేశం నిర్వహించడానికి ప్రభుత్వం సిద్ధమైంది. ఇప్పటికే కేబినెట్ సబ్‌కమిటీకి ప్లానింగ్ కమిషన్ అధికారులు కులగణన నివేదిక అందజేశారు. బీసీ రిజర్వేషన్లను పెంచడం కోసం కీలక నిర్ణయం తీసుకుని, పంచాయతీ ఎన్నికలకు వెళ్లాలని రేవంత్ ప్రభుత్వం భావిస్తోంది. దేశవ్యాప్తంగా కులగణన చేయాలని రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానించి, ఆ తర్వాత కేంద్రానికి పంపే అవకాశాలు ఉన్నాయి. కులగణన సర్వేలో బీసీలు 55.85 శాతం ఉన్నట్లు సబ్‌కమిటీ నివేదికలో పేర్కొంది. ఈ నివేదిక ప్రకారం పథకాలు, రిజర్వేషన్ల అమలు చేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేయనుంది. దీని కోసం న్యాయపరమైన ఇబ్బందులు తలెత్తకుండా రిజర్వేషన్లు అమలు చేయడానికి రేవంత్ ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. ఎన్నికల సమయంలో రేవంత్‌రెడ్డి బీసీల కోటా 40 శాతం పెంచుతామని చెప్పారు. దానికి అనుగుణంగానే 50 రోజుల పాటు కులగణన సర్వే చేయించారు. మొత్తం లక్షా 3,889 మంది అధికారులు సర్వే చేశారు. తెలంగాణలో 96.9శాతం కుటుంబాలు ఉన్నట్లు నివేదికలో తేల్చారు. ఈ సర్వేలో 3 కోట్ల 54 లక్షల మంది తమ వివరాలు నమోదు చేసుకున్నారు. 3.1శాతం సర్వేలో వివరాలు నమోదు చేయించుకోలేదని నివేదికలో కమిటీ తెలిపింది. అసెంబ్లీలో కులగణనపై చర్చించిన తదుపరి సభ ఆమోదం తెలపనుంది.

పంచాయితీ ఎన్నికలపై కమలం ఫోకస్

-మొదటిపేజీ తరువాయి

ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందుకు బీజేపీ హైకమాండ్ ఓకే చెప్పడంతో జిల్లా అధ్యక్షుల ఎంపికకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే జిల్లా అధ్యక్షులుగా పోటీ పడేవారు.. చి నామినేషన్లు దాఖలు చేసేందుకు అవకాశం కల్పించింది. అయితే రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 11 జిల్లాల అధ్యక్షుల ప్రకటనను హైకమాండ్ పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. మిగిలిన 22 జిల్లాలకు ఆశావాహుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఆ తర్వాత నామినేషన్లను పరిశీలించి.. కొత్త జిల్లా అధ్యక్షులను సోమవారం బీజేపీ హై కమాండ్ ప్రకటించనుంది. మరోవైపు.. 2 నెలల క్రితం నుంచే రాష్ట్రంలో పార్టీలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బీజేపీ జోరుగా నిర్వహించింది. ఆ తర్వాత కొన్నిరోజులకు బీజేపీ యాక్టివ్ మెంబర్ షిప్ డ్రైవ్‌ను కూడా చేపట్టింది. ఆ తర్వాత సంక్రాంతి పండగ వరకు గ్రామంలో వార్డు స్థాయి నుంచి మొదలుకొని దేశంలోనే జాతీయ అధ్యక్షుడి వరకు అన్ని ఎన్నికలు పూర్తి చేయాలని కమలం పార్టీ భావించినప్పటికీ కొన్ని కారణాల వల్ల ఈ ఎన్నికల ప్రక్రియ పూర్తి కాలేదు. అయితే.. ఒక్కో రాష్ట్రంలో స్థానిక పరిస్థితులకు తగ్గట్టు.. యువత, మహిళలకు పెద్దపీట వేస్తున్న కమలం పార్టీ.. యాక్టివ్‌గా ఉన్న కార్యకర్తలను వార్డు స్థాయి నుంచి మొదలుకుని.. గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు అప్పగించేందుకు రంగం సిద్ధం చేస్తోంది. మరోవైపు.. బీజేపీలో మొదటి నుంచి అధ్యక్షుడి ఎన్నికల ప్రక్రియ ఒక పద్ధతి ప్రకారం జరుగుతుంది. ఈ క్రమంలోనే మొదట బూత్ అధ్యక్షుడి నుంచి మొదలుకొని వార్డు, గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అధ్యక్షుల నియామకం ఉంటుంది. ప్రస్తుతం దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ రాష్ట్ర స్థాయి ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఇక త్వరలోనే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపిక కూడా ఉంటుందని పార్టీ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతోంది. ప్రస్తుతం తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కొనసాగుతున్నారు. కిషన్ రెడ్డి తర్వాత రాష్ట్ర బీజేపీ పగ్గాలు ఎవరికి అప్పగించాలి అనేది హైకమాండ్ తర్జన భర్జన పడుతోంది. మరోవైపు.. ప్రస్తుతం అధ్యక్ష రేసులో కీలక నేతలు ఆశతో ఉన్నారు. అయితే బీజేపీ హైకమాండ్.. బీసీ నేతలకు అధ్యక్ష పదవి ఇచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు మరోసారి బండి సంజయ్‌కే పార్టీ బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని పార్టీ కార్యకర్తలు, నేతల్లో జోరుగా చర్చ జరుగుతోంది. అయితే పార్టీ అధ్యక్షుడిగా ఎవరిని నియమిస్తారో.. దాని ప్రభావం రాష్ట్రంలో పార్టీపై పడనున్నట్లు రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే హైకమాండ్ ఆచితూచి వ్యవహరిస్తోంది. అయితే అన్ని రాష్ట్రాల అధ్యక్షుల ఎన్నిక పూర్తి అయిన తర్వాతే జాతీయ అధ్యక్షుడి నియామకం జరగనుంది. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా ఉన్న జేపీ నడ్డా.. ఇప్పుడు కేంద్రమంత్రిగా ఉన్నారు. ఆయన పదవీ కాలం ఇప్పటికే ఎప్పుడో పూర్తి అయినా.. పలు కారణాల వల్ల పొడిగిస్తూ వస్తున్నారు

మందు ముట్టుకుంటే షాక్

నిజామాబాద్ : మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంది. మద్యం ప్రియులకు కిక్కు దించే సమాచారం వస్తోంది. మద్యం ధరల పెంపునకు తెలంగాణ ఎక్సైజ్ శాఖ కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ధరల పెంపుపై ఎక్సైజ్ శాఖకు త్రిసభ్య కమిటీ ఇప్పటికే నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఈ కమిటీ ఇచ్చిన రిపోర్టుపై ఎక్సైజ్ శాఖ అధ్యయనం చేసి.. ధరలను పెంచాలనే నిర్ణయానికొచ్చినట్టు తెలుస్తోంతెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది.తెలంగాణ సచివాలయంలో ఇటీవల ఎక్సైజ్ అధికారులు సమావేశమై ధరల పెంపు అంశంపై చర్చించారు. దీంతో ఫిబ్రవరి 1 నుంచి మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది. ప్రీమియం బ్రాండ్స్, బీర్లపై 15 శాతం వరకు మద్యం ధరలు పెరిగే అవకాశం ఉంది. నిరుపేదలు ఎక్కువగా కొనుగోలు చేసే చీప్ లిక్కర్ రేట్లను తక్కువ శాతం పెంచాలని ఎక్సైజ్ శాఖ అధికారులు నిర్ణయించినట్టు తెలుస్తోంది.పంచాయతీ ఎన్నికల కంటే ముందే మద్యం ధరలను ప్రభుత్వం పెంచే అవకాశం ఉంది. నాలుగేళ్లుగా రాష్ట్రంలో మద్యం ధరలు పెంచకుండా పాత రేట్లతోనే వ్యాపారాలు సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో మద్యం తయారీ, సరఫరా చేస్తున్న కంపెనీలు.. లిక్కర్ రేట్లపై చాలా అసంతృప్తిగా ఉన్నట్టు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో బీర్ల రేట్లు పెంచాలని కంపెనీలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ఇటీవల ఓ కంపెనీ బీర్ల సరఫరా ఆపేస్తున్నామని లేఖ రాసింది. దీంతో మద్యం ధరల పెంపు అంశంపై కదలిక వచ్చింది కంపెనీలు లేఖలు రాయడంపై రేవంత్ రెడ్డి సీరియస్ అయ్యారు. దీంతో అవి దిగిరాక తప్పలేదు. ఇటు మద్యం ధరల పెంపు అంశంపై త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేశామని.. ఆ కమిటీ సూచనల మేరకు ధరల పెంపుపై ఓ నిర్ణయం తీసుకుంటామని సీఎం ప్రకటించారు.

నీరుద్యోగులకు సువర్ణ అవకాశం.

ప్రతిఒక్క నిరుద్యోగ యువతి, యువకులు తరలివచ్చి ఉద్యోగం సాధించండి..... పల్లె గోపాల్ గౌడ్

ఇబ్రహీంపట్నం2,పిబ్రవరి, (తెలంగాణ గీతం) నిరుద్యోగ యువతీ, యువకులకు ఈ జాబ్ మేళా సువర్ణ అవకాశం కల్పిస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ప్రజా సేవకుడు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు.ఆదివారం రోజున రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల మున్సిపాలిటీ పరిధిలోని దాదాపు 200 పైగా యువతి,యువకులు జాబ్ మేళాకు హాజరయ్యారు. కొంగరకలాన్ లోని కలెక్టర్ రేట్ కార్యాలయం సమీపంలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ చేస్తున్న ఫాక్స్ కాన్ కంపెనీలో పదవ తరగతి ఆపై చదివిన ప్రతి ఒక్కయువతీ ,యువకులకు ఇంటర్వ్యూల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. నియోజవర్గంలో నిరుద్యోగ సమస్యను తీర్చేందుకు ఫాక్స్ కాన్ కంపెనీ యాజమాన్యంను కోరగా వెంటనే స్పదించి ఇలాంటి జాబ్ మేళాకు ముందుకు రావడం చాలా సంతోషంగా ఉందని పల్లె గోపాల్ గౌడ్ అన్నారు.దాదాపు ఈ కంపెనీలో ఇంకా పదివేలకు పైగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని ప్రతి ఒక్క నిరుద్యోగి వచ్చి ఇంటర్వ్యూలో పాల్గొని ఉద్యోగం సాధించాలని కోరారు.ఈ జాబ్ మేళా ఇంకా కొనసాగుతూనే ఉంటుందని మండల వారిగా జాబ్ మేళా లు కొనసాగుతాయని అన్నారు.ముఖ్యంగా ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని మొదటి ప్రాధాన్యత ఉంటుందని జీతంతో పాటు భోజనం, ట్రాన్స్ పోర్ట్ సౌకర్యం అదనంగా ఉందని ఇలాంటి ఉన్న కంపిని మన ప్రాంతానికి రావడం మా ప్రాంత యువతీ యువకుల అదృష్టమని ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్న పాక్స్ ఖాన్ కంపిని యజమాన్యంకు, సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్ సిబ్బంది శ్రీకాంత్, వినయ్, సందీప్ ప్రశాంత్, గ్రాస్తులు రాజు, సాయి గౌడ్, రవి తదితరులు పాల్గొన్నారు.

మోమిన్ పేట్‌లో సిసి రోడ్లకు మహర్దశ

మోమిన్‌పెట్

అభివృద్ధి దిశలో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి కి కృషి చేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోద్దీన్ పేర్కొన్నారు శుక్రవారం మోమిన్ పెట్ మండల కేంద్రంలో శాసనస భాపతి స్పికర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో న్యూ బస్టాండ్ నుండి కప్పల కుంట వరకు సిసి రోడ్లు మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజోదిన్ కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేయడంలో ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోనికి వచ్చినంక మహిళలకు ఫ్రీ బస్సు ఉచిత కరెంటు 500 కే వంట గ్యాస్ రైతు భరోసా ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు మేనిఫెస్టో ఇచ్చిన హామీ నెరవేర్చడానికి కృషి చేస్తుందని అన్నారు రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వమే నని ఆయన కొనియాడారు అనేక రకాల అభివృద్ధి కి కృషి చేస్తుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ జస్ పటేల్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అహ్మద్ మోహసిన్ రవి వెంకట్ ఉప సర్పంచ్ నర్సింలు గ్రామస్తులు నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు

ప్రతీ ఒక్కరి జీవితంలో క్రీడలు ఎంతో ముఖ్యం:పల్లె గోపాల్ గౌడ్

క్రీడలు శారీరక ఆరోగ్యానికి దోహదపడుతాయి.

క్రీడల్లో గెలుపు,ఓటములు సహజం క్రీడాలను స్నేహపూర్వకంగా అడాలి

ఇబ్రహీంపట్న2,పిబ్రవరి(తెలంగాణగీతం) నీత్యం బిజీగా ఉండే వారికీ క్రీడలు మానసికోల్లాసంతోపాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని,పని ఒత్తిడి నుంచి ఉపశమనం లభిస్తుందని ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిఆర్ఏస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లె గోపాల్ గౌడ్ అన్నారు.తండ్రి క్రి.శే.సదర్శన్ గౌడ్ జ్ఞాపర్థంగా...ఆదివారం ఆదిబట్ల మున్సిపాలిటీలో పల్లె గోపాల్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ సీజన్-8 రెండోవ ఆదివారం ఆటను ప్రారంబించారు.ఈ టోర్నమెంట్ లో పది జట్లు పాల్గొన్నాయి.ఈ క్రికెట్ టోర్నమెంట్ నేటి నుండి ప్రతీ ఆదివారం ఆరు వారాలపాటు కొనసాగుతుం దన్నారు. ఈ సందర్భంగా పల్లె గోపాల్ గౌడ్ మాట్లాడుతూ... క్రీడలు ఆడే స్పూర్తి గొప్పదని, ప్రతిఒక్కరూ ఆటలు ఆడుతూ మానసిక, శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఆటల్లో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరూ క్రీడా స్పూర్తితో పోటీల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. ప్రతిరోజు ఉద్యోగం చేసే వారికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహించడంతో వారిలో నూతనోత్తేజాన్ని, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో ఆదిబట్ల మున్సిపాలిటీ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

లక్ష డబ్బులు వేల గొంతులు కార్యక్రమం విజయవంతం చేయాలి

కుల్కచర్ల

ఈరోజు కులకచర్ల మండలం లోని బొంరెడ్డి పల్లి గ్రామం లో మంద కృష్ణ మాదిగ ఆదేశానుసారం ఎమ్మార్పీఎస్ మండల సంఘం ఆధ్వర్యంలో లక్ష డప్పులు, వేల గొంతులు కార్యక్రమం లో భాగంగా సన్నాహక సమావేశం లో గౌరవ పెద్దలు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య మండల దళిత యువ శక్తి యువ జన సంఘం అధ్యక్షులు గౌరవ కర్రే భరత్ అధ్యక్షులు జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు నాగని వెంకట్రాములు ప్రధాన ఉపాధ్యాయులు తుప్పలి ఆనంద్ జిల్లా నాయకులు జంబు వెంకటయ్య డైరెక్ట్ నాగని ఎల్లయ్య అధికార ప్రతినిధి నల్ల మల్ల మొగులయ్య సలహాధారులు బైండ్ల రాంచేందర్ ఎమ్మార్పీఎస్ సలహాదారులు నాగని బిచ్చయ్య దగ్గుల సురేష్ మాజీ సర్పంచ్ నల్లమల్ల కృష్ణయ్య బలిజసంగం అధ్యక్షులు చెంద్రయ్య నాగరాజ్ కృష్ణ అధ్యక్షులు రాఘవేందర్ అధికార ప్రతినిది శ్రీనివాస్ గ్రామ అధ్యక్షులు యాదగిరి బిచ్చయ్య రాంచేందర్ ప్రకాష్ వెంకట్ నరేష్ మురళి రామ్ పాపయ్య నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎర్ర బంగారం.. భారీగా పతనం

ఖమ్మం

బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు గంటగంటకూ జెట్ స్పీడ్‌తో పెరుగుతుంటే.. ఖమ్మం మార్కెట్‌లో మాత్రం ఎర్రబంగారం(తేజా మిర్చి) ధర రోజురోజుకూ పతనమవుతున్నది. పంట చేతికి వచ్చే సీజన్ కావడంతో గడిచిన వారంరోజుల నుంచి రికార్డు స్థాయిలో రైతులు మార్కెట్‌కు పంటను తీసుకొస్తున్నారు. జిల్లా రైతాంగంతోపాటు పొరుగున ఉన్న భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణా జిల్లా నుంచి సైతం రైతులు పంటను తెస్తున్నారు. గత ఏడాది మార్కెట్‌లో మిర్చికి రికార్డు స్థాయి ధర పలకడంతో రైతులు ఈ ఏడాది భారీగా సాగు చేశారు. తీరా పంట చేతికి వచ్చేసరికి జాతీయ, అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావమో, ఖమ్మం ఏఎంసీ మార్కెట్ మాయాజాలమో తెలియదు కానీ పదిరోజుల నుంచి వరుసగా ధర తగ్గుకుంటూ వస్తున్నది. గత ఏడాది తాలు రకం పంటకు ఇదే మార్కెట్‌లో క్వింటాల్ రూ.14 వేల వరకు పలికింది. కానీ ఈ ఏడాది సీన్ రివర్స్ అయ్యి ప్రస్తుతం ఇదే మార్కెట్‌లో జెండాపాటలో నాణ్యమైన పంటకు గరిష్ఠ ధర క్వింటాల్ రూ.14 వేలకు చేరి రైతులను మరింత ఆందోళనకు గురిచేసింది.

గురువారం ఉదయం జెండాపాట సమయానికి రైతులు రికార్డుస్థాయిలో 50 వేల బస్తాలను యార్డుకు తీసుకరావడంతో మిర్చియార్డు ఎర్రబంగారంతో కళకళలాడింది. కొద్దిసేపటికే జెండాపాట తరువాత ఎర్రబంగారం సాగు చేసిన రైతుల ముఖాలు వాడిపోయాయి. మిర్చిపంట అంటేనే పెట్టుబడులు అధికంగా ఉంటుంది. మిర్చినారుకు గాని, సొంతంగా మిర్చి సీడ్ తీసుకున్న రైతులకు ఇతర విత్తనాల కంటే అధిక ధర చెల్లిస్తుంటారు. ఇకపోతే రెండు, మూడు రోజులకు ఒకసారి పురుగు మందులు పిచికారీ చేస్తే కానీ పంట చేతికి వచ్చే అవకాశం ఉండదు. ఇలా కంట్లో ఒత్తులు పెట్టుకొని పంటను సాగు చేసిన రైతులు మార్కెట్‌లో పలుకుతున్న ధరను చూసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

ప్రత్యామ్నాయ చర్యలేవీ?

ఈ సంవత్సరం మిర్చి సాగు చేసిన రైతులకు పంట మంచి దిగుబడి వస్తున్నది. చీడపీడల బెడద, వైరస్ ప్రభావం పెద్దగా లేకపోవడంతో ఆరంభంలోనే మార్కెట్‌కు నిత్యం 40 నుంచి 50 వేల బస్తాలు తీసుకొస్తున్నారు. అయితే కనిష్ఠ స్థాయికి ధరలు పడిపోతుండడంతో అన్నదాతలు దీగాలు చెందుతున్నారు. ఎగుమతిదారులు మిలాఖత్ కావడంతోనే ధరలు పడిపోతున్నాయని స్థానిక మిర్చి ఖరీదుదారులు పేర్కొంటున్నారు. అయితే ఇలాంటి ప్రత్యామ్నాయ పరిస్థితిలో మార్కెట్ పాలకవర్గం క్రియాశీలకంగా వ్యవహరించాల్సి ఉంటుంది. మార్కెట్లో మిర్చి ధరలు పడిపోయిన ప్రతిసారి రైతుబంధు పథకం ద్వారా గత పాలకవర్గాలు రైతులకు వడ్డీలేని రుణాలు ఇచ్చి ఆదుకున్నారు. ప్రస్తుత పరిస్థితిలో రైతులు పంటను కోల్డ్ స్టోరేజీలలో నిల్వ పెట్టుకోవాలంటే మార్కెట్ ఆదాయ నిధుల నుంచి వడ్డీలేని రుణాలు ఇస్తామని హామీ ఇవ్వాల్సి ఉంటుంది. ధర పెరిగిన తరువాత తిరిగి అమ్ముకునేందుకు వెసులుబాటు కలుగుతుంది. దీనికితోడు ఖమ్మం రూరల్ మండలం గుర్రాలపాడు, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్, సీరోలు మండలాల పరిధిలో ఉన్న చైనా మిర్చి నుంచి నూనె తీసే చైనా కంపెనీలు పక్షంరోజుల ముందుగా ప్రారంభమయ్యే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకుంటే మార్కెట్లో పోటీతత్వం పెరిగి ధర పెరిగే అవకాశం ఉంటుందని మార్కెట్ వర్గాల్లో చర్చ జరుగుతున్నది. మిర్చి ధర మరింత పడిపోకముందే ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటుందా? లేదా? అనేది వేచిచూడాలి.

కందులు కొనుగోలుకు మోక్షం ఎప్పుడు

రైతు పండించిన పంట దళారుల పాలు

కన్నీటి పర్యంతం అవుతున్నా అన్నదాత

నారాయణఖేడ్

రైతులు పండించిన కందులు పంటను ప్రభుత్వం ఇంకా కొనుగోలు చేపడంతో రైతుల అయోమయంలో ఉన్నారు. నారాయణఖేడ్ మండలంలో జుకాల్ శివారు లో గల మార్కెట్ యార్డ్ ఉన్నప్పటికీ కొనుగోలు ఇప్పటివరకు చేయకపోవడంతో రైతుల దిక్కు లేక దళారులకు అమ్ముకుంటున్నారు. దళారులు కూడా ఇదే ఆసరాగా చేసుకొని ఇష్టం వచ్చినట్టు క్వింటాలకు 4000 రూపాయల చొప్పున కొనుగోలు చేస్తున్నారు. ప్రభుత్వం కొనుగోలు ప్రారంభిస్తే రైతుకు మద్దతు ధర రూ.7550 వస్తుంది. ఇట్టి అవకాశం లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయిస్తున్నారు. రైతు ఎంతో కష్టపడి పెట్టుబడి పెట్టిన చివరకు మద్దతు ధర లేకపోవడంతో రైతులు కన్నీటి పర్యంతం అవుతున్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఎంతో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నప్పటికీ అధికారులు నిర్లక్ష్యంతో రైతులు చాలా ఇబ్బందులు పాలవుతున్నారు. ఇప్పటికే రబీ పంట దాదాపు చేతికి వచ్చినప్పటికీ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం శోచనీయం. ఇదే ఆసరాగా చేసుకుని దళాలు కూడా ఇష్టం వచ్చిన రీతిలో రైతుల దగ్గర దండుకుంటున్నారు. ఇకనైనా ప్రభుత్వం స్పందించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

లక్షల డప్పులు వేల గొంతులు గోడ పత్రిక ఆవిష్కరణ

జహీరాబాద్

ఫిబ్రవరి 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతులు మహా ప్రదర్శనలో భాగంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు అబ్రహం మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ కూడలి వద్ద గోడ పత్రిక ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అబ్రహం మాదిగ మాట్లాడుతూ ఫిబ్రవరి 7న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు చేపట్టిన లక్ష డప్పులు వేల గొంతులు భారీ సాంస్కృతిక మహా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జహీరాబాద్ నియోజకవర్గంలోని అన్ని మండల భాద్యులు మరియు కార్యవర్గం మాదిగ,మాదిగ ఉపకులాల ప్రజాస్వామిక వాదులు మనిషికో సంకనడప్పు సద్దిగట్టు కొని పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జహీరాబాద్ ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల పక్షాన పిలుపునివ్వడం జరిగింది.

డప్పుల దాతలు

కె మానయ్య గౌడ్,నామకిరణ్ వైశ్య (నామ సుభద్రమ్మ ట్రస్ట్),ప్రవీణ్ కుమార్ లింగాయత్,బి ప్రకాష్ రితిన్స్ అకాడమీ, ఎం యిర్మీయా పాస్టర్స్ కాలనీ అధ్యక్షులు, అల్లూరి వంశీరాజ్ దిశా మెంబెర్, బెన్నీ లు ఇట్టి కార్యక్రమంలో రాం చందర్ యం ఇ ఎఫ్ అధ్యక్షులు. సుదీష్ కుమార్, శ్రీనివాస్, సునీల్, రాజు, సురేష్, రాజు జీవన్, నర్సింలు, ప్రవీణ్, దాస్, రాజేందర్, బబ్లు, బాబు, మొచ్చి సంఘం నాయకులు జనార్దన్, విల్సన్, రమేష్,మోహన్ తదితరులు పాల్గొన్నారు